# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - పాఠశాల విద్య
# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ
## అభ్యసనాఫలితాలు

**తరగతి : 6** **విషయం : సోషల్**

### విషయావగాహన
* దిక్కులు, మూలలు, సూచికల గురించి తెలుసుకుంటారు. వాస్తవ దూరానికి- స్కేలులో (పటంలో) ఇచ్చిన దూరాల మధ్య సంబంధాన్ని వివరిస్తారు.
* భూమి ఆకృతి, భూభ్రమణానికి సంబంధించి ప్రాథమిక అవగాహన కలిగిఉంటారు.
* మైదానాలు,పర్వతాలు,పీఠభూములలో (స్వరూపం,నేలలు,వర్షపాతం,సాగునీరు,పంటలు,ప్రజల జీవన పరిస్థితులు, వృత్తులు) పోలికలను తేడాలను తెలుసుకోగలుగుతారు. దీన్ని ఆధారం చేసుకొని తన చుట్టూ ఉన్న ఆవరణాన్ని విశ్లేషిస్తారు.
* ఆది మానవుడు ఆహార సేకరణ నుంచి ఆహార ఉత్పత్తి దశకు మారిన క్రమాన్ని అవగాహన చేసుకొని ఆదిమానవుని జీవన పరిస్థితులకు, నేటి మానవుల జీవన పరిస్థితులకు మధ్య తారతమ్యాలను తెలుసుకుంటాడు.
* నేటి వ్యవసాయ పద్ధతులను, పరిస్థితులను మరియు వివిధ మార్కెట్లను(రైతుబజారు,మార్కెట్‌యార్డ్,సంత, వీధివర్తకులు) విశ్లేషిస్తారు.
* గిరిజన సమాజంలో నాయకుడు(పట్లా) రాచరిక ప్రభుత్వాలు, గణ రాజ్యాలు, మహాజన పదాలు, గ్రామ పంచాయితీ మొదలగు భావలను అవగాహన చేసుకుంటారు.
* మగధ బలమైన రాజ్యంగా ఎలా అవతరించగలిగిందో , అశోకుణ్ణి విశిష్ఠపాలకునిగా మారడానికి దోహదం చేసిన అంశాలను వివరిస్తారు.
* వివిధ స్థాయిలలో (గ్రామ,మండల,జిల్లా,పట్టణ) స్థానిక స్వపరిపాలనానిర్మాణాన్ని,ఎన్నికలను, విధులను వివరిస్తారు.
* తన చుట్టూ ఉన్న మానవ, భౌగోళిక, సాంస్కృతిక వైవిధ్యాలను వర్ణిస్తారు.
* భాషా, లిపి ప్రాముఖ్యతను వివిధ శిల్ప కట్టడాల రీతులను తెలుసుకుంటారు.

### పాఠ్యాంశాన్ని చదివి, వ్యాఖ్యానించడం
* వివిధ భూస్వరూపాలలో నివసిస్తున్న ప్రజల స్థితిగతులను, వ్యవసాయ కూలీల, చిన్న సన్నకారు రైతుల పరిస్థితులను సమస్యలను వ్యాఖ్యానిస్తారు.
* వివిధ ఋణవ్యవస్థల పై (వడ్డీవ్యాపారులు, దళారులు,పెద్దరైతులు, బ్యాంకులు,సహకార సంఘాల) పాత్ర పై తన అభిప్రాయాన్ని తెలియజేస్తారు.
* సర్వమతాల సారం ఒక్కటేనని వ్యాఖ్యానిస్తారు.
* ప్రజాస్వామ్య ప్రభుత్వ లక్షణాలు, సామాజిక నిర్ణయాధికారం బాధ్యతలపై వ్యాఖ్యానిస్తాడు.
* రైతు బజారు - వ్యవసాయ మార్కెట్లలో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తాడు.

### సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్ట్ పనులు:
* మ్యాప్ / గ్లోబు సహాయంతో దిక్కుల, దూరాల లాంటి ప్రాథమిక సమాచారాన్ని గ్రహించగల్గుతారు.
* ఆదిమానవుని పనిముట్లు, అటవీ ఉత్పత్తుల సమాచారాన్ని సేకరిస్తారు.
* వివిధ సమాచారాలను చదివి వాటిని పట్టికలలోకి మార్చగల్గుతారు.
* భక్తికి సంబంధించి వివిధ రచనలు, పద్యాలు, గేయాలు, పాటలు, కీర్తనలు సేకరించగలుగుతారు.

### సమకాలీన అంశాలపై ప్రశ్నించడం
* ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పై స్పందిస్తారు. పరిష్కారములు సూచిస్తారు. తన ప్రాంతంలోని వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకం ఎలా జరుగుతుందో ప్రతిస్పందిస్తాడు. తనప్రాంతంలోని పౌర సౌకర్యాల గురించి స్పందిస్తాడు.
* భూగర్భజలాల వినియోగం పై ఆందోళన వ్యక్త పరుస్తాడు.
* తన చుట్టూ పరిసరాల్లోని వివక్షతల పై స్పందిస్తూ వాటిని రూపుమాపుటకు సూచనలు చేస్తాడు.
* ఆదర్శగ్రామం/పట్టణం ఎలా ఉండాలో తెలియజేస్తాడు, తన ప్రాంత అవసరాలు గుర్తిస్తాడు.

### పట నైపుణ్యాలు:
* దిక్కులను, మూలలను గుర్తించగల్గుతాడు. పటం సహాయంతో దూరాలను, ప్రాంతాలను గుర్తించగల్గుతాడు. వాటిని నిజజీవితంలో ఉపయోగిస్తాడు.
* ప్రపంచ పటంలో గ్లోబులో ఖండాలను, మహాసముద్రాలను ప్రధాన అక్షాంశరేఖాంశాలను గుర్తించగల్గుతాడు.
* ఆంధ్రప్రదేశ్, భారతదేశంలోని ప్రధాన భూస్వరూపాలను, నదులను , డెల్టాలను చదవగలుగుతారు. వాటి ఉనికి ఆ ప్రాంతం పై ఎలా వుంటుందో గ్రహించగలుగుతారు.
* ఆంధ్రప్రదేశ్‌లోని రాతిచిత్ర కళాస్థావరాల పటాన్ని భారతదేశ పటంలో మహాజనపదాలను,మౌర్య సామ్రాజ్యంలోని ముఖ్యమైన నగరాలను, ప్రాంతాలను చదవగలుగుతారు.
* ప్రపంచపటంలో భారతదేశాన్ని - భారతదేశ పటంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని-ఆంధ్రప్రదేశ్ పటంలో తమ జిల్లాను గుర్తించగలుగుతారు.

### ప్రశంస / సున్నితత్వం
* ప్రధాన భూస్వరూపాలు తన నిజజీవితాన్ని ఎలా ప్రభావితం చేస్తున్నాయో అభినందిస్తాడు.
* ప్రజాస్వామ్య భావాలను గౌరవిస్తాడు.
* అన్నిమతాల సారం ఒకటేనని గ్రహించి తన తోటి వారితో కలిసి వుండటానికి ప్రయత్నిస్తారు.
* లింగ వివక్షతను రూపుమాపటానికి తన వంతు ప్రయత్నం చేస్తాడు.
* ప్రభుత్వ కార్యక్రమాల పై స్పందన వ్యక్తం చేస్తాడు.

Ministry of Human Resource Development
Government of India